
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

గురువారం 26 సెప్టెంబర్ 2024



## మల్టీ పర్పస్ వర్కర్స్‌కు మెడికల్ క్యాంప్

పెనుబల్లి, సెప్టెంబరు 25 (ప్రజాజ్యోతి): స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నేడు పెనుబల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు పెనుబల్లి మండలం పరిధిలో అన్ని గ్రామం పంచాయతీల మల్టి పర్పస్ వర్కర్స్ అందరికి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్నిపెనుబల్లి మండలం లో ఉన్న మల్టీప్ పర్పస్ వర్కర్స్ అందరూ ఉదయం 10 గంటలకు తమ ఆధార్ కార్డులతో మండల ఆఫీసుకు వచ్చి ఆరోగ్య పరీక్షలు తప్పకుండ చేపించు కోవాలని పెనుబల్లి మండలం హెల్త్ సూపర్వైజర్ బి నాగేశ్వరరావు తెలిపారు.

# భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- నీటి ప్రవాహక దారులను ఆక్రమిస్తే విపత్తులు తప్పవు
- డ్రెయిన్ నిర్మాణం సమయంలో సరైన లెవెల్స్ మెయింటైన్ చేయాలి
- రోడ్ల విస్తరణ వల్ల మన భూములు మంచి ధర పలుకుతాయి
- 16వ డివిజన్ లో 50 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:**

మనం చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పర్యటించి 16వ డివిజన్, శ్రీరాంనగర్, రోడ్ నెం. 13లో రూ. 50 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని అధికారులు, ప్రజా ప్రతినిధులు మనసు పెట్టి పూర్తి చేయాలని తెలిపారు. డ్రెయిన్ నిర్మించడం వల్ల భవిష్యత్తులో ఈ డివిజన్ లో నీరు నిల్వ ఉండే పరిస్థితి రావద్దని, నాణ్యతతో కూడిన పనులు చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రెయిన్స్ - మిగతా3లో



# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి: ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరా లను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్ట్ ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

# నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన నక్కా రాజేశ్వరరావు.





సత్తుపల్లి సెప్టెంబర్25 ప్రజా జ్యోతి.:సత్తుపల్లి ఎంఈఓ గా నూతన బాధ్యతలను నక్క రాజేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. 1996 నుంచి 25 వరకు స్కూల్ అసిస్టెంట్ గా, 2005 నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా కుంచపర్తి, ఓల్డ్ జెడ్ పి ఎస్ ఎస్, కాకర్లపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు 20 సంవత్సరాలు పనిచేసిన వ్యక్తి అయిన రాజేశ్వరరావు సత్తుపల్లి మండలం ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను, క్రమశిక్షణ, అభివృద్ధిలో మండలంలో ముందించుతానని, విద్యార్థిని, విద్యార్థులకు, విద్యా ప్రమాణాల, స్థాయి పెంచుతానని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అడ్మిషన్లను పెరిగేటట్టు విధానాన్ని అమలు చేస్తానని, డ్రాప్ ఔట్స్ ను పూర్తిగా తగ్గిస్తానని, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పర్సంటేజీని పెంచి, విద్య వ్యవస్థ అభివృద్ధి కోసం పనిచేస్తాను అన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనం పై ఎక్కువ శ్రద్ధ వహించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని కచ్చితంగా అందిస్తాను. 10వ తరగతి పరీక్ష ఫలితాలు ప్రతి పాఠశాలకు 100% రిజల్ట్ వచ్చేలా చూస్తానని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అతనికి పలు విద్యాసంఘాల, నాయకులు, ఆయనను పూలమాల, శాలువాలు, బొకేలతో, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, జయరాజు, యాకోబు, మధుసూదనా చారి, కొప్పుల శ్రీనివాసరావు, వెంకటేశ్వర, బి.నరసింహారావు, శ్రీనివాసరావు వివిధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సంగం వీరభద్రం చిత్రపటానికి నివాళులర్పించిన : మంత్రి తుమ్మల





కల్లూరు సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి) : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బోడిమల్లె గ్రామ నివాసి సంగం వీరభద్రం మరణించిన విషయం కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు ద్వారా తెలుసుకున్న వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సంగం వీరభద్రం స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యంగా ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు,మండల కాంగ్రెస్ నాయకులు ఎనుముల రాము,బోడిమల్లె గ్రామ కాంగ్రెస్ నాయకులు సంగం రామకృష్ణ,శీలం కృష్ణా రెడ్డి,జినుగు భాస్కర్ రావు,అజ్మీరా భద్రు,తాళ్ళూరి భద్రయ్య,శీలం రాంభద్రారెడ్డి, అజ్మీరా నందా తదితర కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి.

## ఐ సి డి ఎస్ సి డి పి ఓ కనకదుర్గ.



సత్తుపల్లి సెప్టెంబర్25 ప్రజా జ్యోతి : గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ కనకదుర్గ అన్నారు. పట్టణములోని అయ్యగారిపేట 2 అంగన్వాడీ కేంద్రంలో అయ్యగారి పేట సెక్టార్ సూపర్వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పోషణ మాస ఉత్సవాలలో సిడిపిఓ కనకదుర్గ మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించినారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం తయారు చేసుకునే విధానాన్ని, ఆహార పదార్థాల్లో పోషక విలువలు పోకుండా, ఏ విధంగా వంట తయారు చేసే పద్ధతులను వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల గురించి క్షుణ్ణంగా వివరించారు. గర్భిణిగా గుర్తించిన దగ్గర్నుంచి పోషకవిలువలు కలిగిన ఆహారం తీసుకుంటే సుఖ ప్రసవం అవుతారని అన్నారు.గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో శకుంతల, రాధ,అరుణ, వీర కుమారి, రజని, మంగతాయారు, రహమొన్నిసా,కమల, తామరు చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసం.



## కారేపల్లి ఎస్సై రాజా రామ్.

కారేపల్లి,సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి:నేటితరం విద్యార్థులు, యువ తరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమనీ కారేపల్లి ఎస్సై రాజారాం, ప్రముఖ వైద్యులు సామినేని రాఘవులు అన్నారు.సింగరేణి మండల పరిధిలోని శాంతినగర్ పాఠశాలలో రెండు రోజుల క్రితం జరిగిన మండల స్థాయి పాఠశాల క్రీడలలో ప్రభుత్వ,ఆశ్రమ,ఎయిడెడ్ పాఠశాలలోని విద్యార్థులు పాల్గొనగా మండల విద్యాశాఖ అధికారి జయరాజు,నోడల్ ఆఫీసర్ శ్రీనివా సరావు,శాంతినగర్ హెచ్ఎం ధర్మారావు,క్రీడల సెక్రటరీ కృష్ణా రావులు ఈ క్రీడలను ప్రారంభించారు.కాగా ఈ క్రీడల ముగింపు కార్యక్రమాన్ని జెడ్ పి హెచ్ ఎస్ కారేపల్లి పాఠశాలలో బుధవారం నిర్వహించారు.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కారేపల్లి ఎస్సై రాజారాం,వైద్యులు సామినేని రాఘవులు,శ్రీనివాస రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం, స్నేహ భావం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.శరీరానికి సరైన వ్యాయా మం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుంద న్నారు .అ నంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పీడీలు,పీఈటీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే.



కారేపల్లి, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి : రుణమాఫీ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి మండలం గాంధీనగర్ శాఖ మహాసభ కేసగాని రాంమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈసభలో నాగేశ్వరరావు, నరేంద్ర లు మాట్లాడుతూ నేటికి రుణ మాఫీ 50 శాతం కూడా పూర్తి కాలేదన్నారు. రూ.2లక్షల పైన ఉన్న రుణాలపై స్పష్టమైన విధానం చెప్పక పోవటంతో రైతులు మాఫీపై అందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని రైతులు రుణాలు రెన్యూవల్స్ చేయలేదని దీంతో రైతులపై వడ్డీ, ఆప రాధ వడ్డీ భారం పెరిగిపోతుందన్నారు. పేదల పక్షాన పోరాడేది క మ్యూనిస్టులేనని చట్ట సభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్య అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. శ్రీలంకలో మార్క్సిస్టులు అధికారంలోకి రావటం శుభపరిణమన్నారు. సభ ప్రారంభం సంద ర్భంగా పార్టీ ప తాకాన్ని ఎగరవేసి అమరులకు నివాళ్లు ఆర్పిం చారు. అనంతరం శాఖ కార్యదర్శిగా ఈసం వెంకటేశ్వర్లు(సలీం)ను ఏకగ్రీ వంగా ఎన్ను కున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు వజ్జా రామా రావు, పాయం లింగమూర్తి, ఈసం వెంకటేశ్వర్లు, కేసగాని ఉపేం దర్, ఈసంల లక్ష్మి, గలిగ వసంత, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ కు పాల్పడితే క్రిమినల్ కేసులు




**అడ్వకేట్ పిన్నం జానకి రామయ్య.**

సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 25:(ప్రజా జ్యోతి) : స్థానిక మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పిన్నం జానకి రామయ్య మాట్లాడుతూ యువత అశ్లీలానికి దూరంగా ఉండి ప్రణాళికాపద్దంగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల పట్ల మనస్థాపానికి గురయ్యేలా వ్యవహరించడం ర్యాగింగ్ కు పాల్పడడం వంటివి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు బనాయించడం జరుగుతుందని తెలిపారు. తోటి విద్యార్థుల పట్ల సోదర భావంతో మెలగాలని తమ ప్రవర్తన తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ మాట్లాడుతూ దేశానికి అతిపెద్ద శక్తి యువతరమని వారు డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా సమాజానికి ఉపయోగపడేలా బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ మత్తు పదార్థాల విషయంలో ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొంతమంది యువత చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని వాటి దుష్ప్రభావాలు తెలుసుకొని మేలుకోవాలని కోరారు. తమ కళాశాలను ఉన్నత ప్రమాణాలతో యాంటీ ర్యాగింగ్ యాంటీ డ్రగ్స్ ప్రిజోన్ క్యాంపస్ గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీన్ జాకీర్ హుస్సేన్, యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ చైర్మన్ డా" ఎం.వి.రామచంద్రరావు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 28న 850 ఖాళీల భర్తీకై జాబ్ మేళా నిర్వహణ....

**జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి**

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:ఖమ్మం, కొత్తగూడెం, నేలకొండపల్లి, హైదరాబాద్ లలో ఉన్న వివిధ కంపెనీలలో ఉన్న 850 ఖాళీ ఉద్యోగాల భర్తీకి గాను ఈ నెల 28న ఉదయం 10.00 గంటల నుండి స్థానిక ఎస్.ఆర్. అండ్ బి.జీ.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ, అపోలో హెల్త్ కేర్, మెడ్ ప్లస్ ఫార్మసీ, హెటరో ల్యాబ్స్ లిమిటెడ్, మధుకాన్ షుగర్ అండ్ పవర్ లిమిటెడ్, సత్య మైక్రో క్యాపిటల్ లిమిటెడ్, ముత్తూట్ మనీ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ పే, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, టోపికో ఇన్సూరెన్స్ బ్రోకింగ్ (భారత్ హ్యుందాయ్), ఫ్యూచర్ ఐటి సొల్యూషన్స్, స్కినీడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ నిప్పో లైఫ్ ఇన్సూరెన్స్ ఫర్ ఉమెన్స్, ఫ్లిప్ కార్ట్, వికేర్, టీం లీజ్ సర్వీసెస్ లిమిటెడ్ కంపెనీలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందని, జిల్లాలోని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9063858341 నందు సంప్రదించాలని ఉపాధికల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హోప్ మినిస్ట్రీస్ సేవలు అభినందనీయం...






**ఎంఎల్ఏ మట్టా.**

**100 కుట్టు మిషన్లు పంపిణీ చేసిన స్వచ్ఛంద సంస్థ.**

సత్తుపల్లి సెప్టెంబర్25 ప్రజా జ్యోతి.: హోప్ మినిస్ట్రీస్ సేవలు అభినందనీయమని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో స్థానిక జేవీఆర్ డిగ్రీ కళాశాలలో 100 మందికి ఉచిత కుట్టు మిషన్ అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ ల పంపిణీ అనంతరం, ఆమె మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న పనులు అభినందనీయమని, ఉచిత కుట్టు మిషన్లు అందించడం ద్వారా మహిళలకు ఉపాధి చేకూర్చిన వారైనారని, హోప్ మినిస్ట్రీస్ బాధ్యులను అభినందించారు. దీనివల్ల కుటుంబంలో మహిళలు ఆర్థికంగా ,భరోసాగా నిలబడతారని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా నిలబడేందుకు ఏదో ఒక మార్గం చూసుకొని, కుటుంబానికి చేయూతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, హోప్ మినిస్ట్రీస్ జే.ఎం.పి.ఏ ప్రెసిడెంట్ డేవిడ్ బ్రన్ హార్డ్, చైర్మన్ డేవిడ్ రాజు, ప్రెసిడెంట్ శామ్యూల్ జాషువా, ఎన్.సి సి.చైర్మన్ అలవాల కరుణాకర్, గాదె చెన్నారావు,కమల్ పాషా,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ, యూనిస్ ,రాకేష్ ,పింగళి సామేలు, గణేష్, మణి, వినుకొండ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాస్టర్లు, మహిళలు పాల్గొన్నారు.

# వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీకి కట్టుదిట్టమైన చర్యలు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**సర్టిఫికెట్ జారీ కోసం ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు**

**237 పాఠశాలల్లో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు**

**ముంపు బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీ, పాఠశాల విద్యలో తీసుకుంటున్న చర్యలపై అదనపు కలెక్టర్ మీడియా సమావేశం**



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్-25, ప్రజా జ్యోతి:వరద బాధితులు కోల్పోయిన వివిధ రకాల సర్టిఫికెట్ల జారీకి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.బుధవారం ముంపు బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీ, పాఠశాల విద్యలో తీసుకుంటున్న చర్యలపై కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరదల కారణంగా దెబ్బతిన ఇండ్లలో వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీకి ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వరదల కారణంగా కోల్పోయిన సర్టిఫికెట్ల జారీ కోసం జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లోని ఇండ్ల వద్ద నిర్వహించిన సర్వే ఆధారంగా ఇప్పటి వరకు దాదాపు పదవ తరగతి సర్టిఫికెట్ల కోసం 680, ఇంటర్ 454, డిగ్రీ/బీటెక్ సంబంధించి 94, పీజి 47, పాస్ పోర్ట్ కొరకు 29 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.అదే విధంగా రెవెన్యూ కి సంబంధించి ఆదాయ సర్టిఫికెట్లు 269, కుల ధ్రువీకరణ పత్రాలు 376, నివాస ధ్రువీకరణ పత్రాలు 189, ఓబిసి సర్టిఫికెట్లు 77, పాస్ పుస్తకాలు 88, ఆధార్ కార్డు 388, రేషన్ కార్డు 182 కోల్పోయినట్లు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. విద్యా సర్టిఫికెట్లకు సంబంధించి విద్యార్థి పేరు, చిరునామా, పాసైన సంవత్సర వివరాలు విద్యా శాఖకు జిల్లా యంత్రాంగం ద్వారా ప్రతిపాదనలు పంపి సర్టిఫికెట్ల జారీ చేయిస్తామని అన్నారు. పాస్ పోర్ట్ అధికారులతో కూడా మాట్లాడి వాటిని జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రెవెన్యూ సంబంధిత సర్టిఫికెట్ల జారీ కోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాబోయే రెండు, మూడు వారాలలో పూర్తి స్థాయిలో ప్రజలందరికీ వారికి సంబంధించిన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ పూర్తి చేసే దిశగా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 237 ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ లో శిక్షణ అందించేందుకు వారానికి 3 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, దీనికోసం 120 మంది మాస్టర్లను తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటించి మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసి, విద్యార్థులకు మెరుగైన భోజనం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందిస్తున్నారని అదనపు కలెక్టర్ అన్నారు.ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్ పకడ్బందీగా జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థుల హాజరు, పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహణను కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. జిల్లాలోని 50 పాఠశాలల్లో ముందస్తుగా ఇంగ్లీష్ ల్యాబ్ లను ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో దశల వారీగా జిల్లా వ్యాప్తంగా ఈ ల్యాబ్ లను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ సందేహాలకు, ప్రశ్నలకు అదనపు కలెక్టర్ సమాధానాలు చెప్పారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతిలో పెద్ద సంఖ్యలో అందరూ హాజరు కావాలి





## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:సెప్టెంబర్ 26న నిర్వహించు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 26న గురువారం ఉదయం 9 గంటలకు పాత కలెక్టరేట్ ఎదురుగా ధర్నా చౌక్ నందు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలంకరణ చేయడం జరుగుతుందని, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు కుల సంఘ నాయకులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మత్స్యరంగంలో సాంకేతిక పరిజ్ఞానంపై మత్స్యకారులకు అవగాహన శిక్షణ తరగతులు







## ముఖ్య అతిథిగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ సీనియర్ శాస్త్రవేత్త

కూసుమంచే సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి : మత్స్య పరిశోధన స్థానం పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన వారి ఆర్థిక సహకారంతో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ వారి సౌజన్యంతో ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులకు సాంకేతిక శిక్షణ బదిలీ క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్. ఎం. శ్యామ్ ప్రసాద్ సీనియర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ మత్సరంగంలో ప్రస్తుతం అవలంబిస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం మరియు క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణమత్స్యకారులందరూసద్వినియోగపరుచుకోగలరని కోరారు. అదేవిధంగా చేపల మేత తయారీలో వాడే వివిధ రకాల ముడి పదార్థాల గురించి క్లుప్తంగా వివరించి వారి యొక్క చేతుల మీదుగా క్షేత్రస్థాయిలో చేపల కోసం వాడే మేతను తయారు చేయించారు. శ్రీ బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతదేశంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి తెలంగాణ మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు చేపల బ్రీడింగ్ కోసం వాడే వివిధ రకాలైన హార్మోన్ల గురించి వివరించి వారి చేతుల మీదుగా చేపలకు ఇంజక్షన్స్ చేపించారు.అదేవిధంగా చేపల చెరువులలో వాడే వివిధ రకాలైన రసాయన పదార్థాల యొక్క లాభనష్టాల గురించి మరియు వాటి యొక్క వాడే మోతాదుల గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించి క్షేత్రస్థాయిలో వారి చేతుల మీదుగా చేపల చెరువులలో వివిధ రసాయనాలను చల్లించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా నుంచి సహకార సంఘం నుంచి 20 మంది మత్స్యకారులు పాల్గొన్నారు.

# 938 రూపాలయకే కొత్త కరెంట్ మీటర్ కనెక్షన్.




## ఏడిఈ కొక్యా నాయక్.

కూసుమంచి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి : కరెంట్ మీటర్ లేక ఇబ్బందులు పడే వారికోసం ప్రత్యేకంగా 938 రూపాయలకే విద్యుత్ మీటర్ ను అందిస్తున్నట్లు ఏడిఈ భర్మావత్ కోక్యా నాయక్ తెలిపారు. ఈ కొత్త విద్యుత్ మీటర్ కోసం మీ సేవ కేంద్రాలకు వెళ్ళాల్సిన అవసరం లేదని ఆయా గ్రామ పంచాయితీ పరిధిలోని లైన్ మెన్ లకు దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని తెలిపారు. కొత్త మీటర్ కోసం అప్లై చేసే వారు ఆధార్ కార్డు , ఇంటి పన్ను లేదా ఇంటి నంబర్ లేదా గ్రామ పంచాయితీ కార్యదర్శి చేత ధృవీకరణ పత్రం,ఒక ఫోటో జత చేసి దరఖాస్తు చేస్తే వెంటనే మీటర్ కనెక్షన్ ఇస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కూసుమంచి ఎంఈవో గా వీరాస్వామి



కూసుమంచి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి: కూసుమంచి మండల నూతన విద్యాశాఖ అధికారిగా కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి స్వాగతం పలికారు. మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మండలంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీలాద్రి ఆలయ పాలకమండలి సమావేశం



పెనుబల్లి, సెప్టెంబర్25, (ప్రజా జ్యోతి): పెనుబల్లి మండలంలోని నీలాద్రిశ్వర ఆల యం నందు బుధవారం పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చీకటి నరసింహారావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయం అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేశారు. దేవాలయంలో ధ్వజస్తంభంతో పాటు చుట్టుపక్కల ప్రహరీ గోడ, కళ్యాణ మండపాల అభివృద్ధి, తదితర పనులను పూర్తి చేసే విధంగా తీర్మానాలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయంలో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేసేందుకు సమావేశంలో తీర్మానాలు చేశారు. అనంతరం దేవాలయ జ్ఞాపికలను డైరెక్టర్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరసింహారావు తో పాటు డైరెక్టర్లు దగ్గుల నాగిరెడ్డి, బొడ్డు రామ్ లక్ష్మణ్, మిట్టపల్లి నరేంద్ర, జగదీష్, శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చింతల శ్రీను, శ్రీరంగ నిలయం రవి, కుంజ కళ్యాణి, తదితర డైరెక్టర్లు అందరూ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ మేళ



పెనుబల్లి, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల కేంద్రంలోని వియం బంజర బస్టాండ్ వద్ద గురువారం 50 శాతం రాయితీతో కూడిన బస్సు పాసులను దివ్యాంగులకు ఉచితంగా అందించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఒక ప్రకటన తెలిపారు. శ్రీ రాజ సాయి మందిరం నిర్వాహకులు జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డిల ఆర్థిక సహకారంతో అర్హులైన దివ్యాంగులందరికీ 50 శాతం రాయితీతో కూడిన బస్సు పాస్ లను అందించనున్నట్లు ఆమె తెలిపారు. దివ్యాంగులు ఈ పాసులతో పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సులలో 50 శాతం రాయితీతో ప్రయాణించవచ్చునని, మండల పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. దివ్యాంగులు చెల్లించవలసిన 50 శాతం నగదు ని శ్రీ రాజ సాయి మందిర చైర్మన్ జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి ఆర్టీసీకి చెల్లించి దివ్యాంగులకు పూర్తి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.



సత్తుపల్లి సెప్టెంబర్25 ప్రజా జ్యోతి. : కారు ఢీకొని చికిత్స పొందుతూ, ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ హరి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం కాకర్లపల్లి గ్రామానికి చెందిన కొప్పుల చెన్నారావు (53) రోడ్డుపై వస్తుండగా రుద్రాక్ష పల్లి నుంచి సత్తుపల్లి వైపు వస్తున్న కారు వేగంగా మంగళవారం ఢీకొనటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుడు అన్న కొడుకు విష్ణు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి పనులకు సహకరించాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**భూ సేకరణలో నష్టపోతున్న బాధితులకు ప్రభుత్వం చే మెరుగైన నష్టపరిహారం**

**నేషనల్ హైవే భూసేకరణ బాధితులతో సంధి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**




చింతకాని, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:అభివృద్ధి పనులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం



కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నేషనల్ హైవే ప్రాజెక్ట్ భూ సేకరణ బాధితులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.చింతకాని మండలం కోదుమూరు, బస్వాపురం, కొనిజర్ల మండలం మునగాల, గోపతి, వైరా మండలం సిరిపురం, సోమవరం, పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామాల్లో సేకరణ చేసే భూ యజమానులతో కలెక్టర్ నష్టపరిహారం పై చర్చించారు. భూ సేకరణ కు అవార్డ్ పాస్ చేసినట్లు, ప్రభుత్వ పరిధిలో ఉన్న మెరుగైన పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హైవే తో మిగులు భూములకు డిమాండ్ పెరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

నిర్మాణ సమయంలో సరైన లెవెల్స్ పకడ్బందీగా మెయింటైన్ చేయాలని, ప్రతి చుక్కనీరు ఎక్కడికి వెళ్లాలో అక్కడికే వెళ్ళేలా చూడాలని అన్నారు. కార్పొరేటర్లు దగ్గర ఉండి పని చేయించాలని, నాణ్యతను పరిశీలించాలని మంత్రి తెలిపారు. రోడ్డు నిర్మాణం, విస్తరణల వల్ల ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, మన భూములకు మంచి ధరలు వస్తాయనన్నారు. పట్టణం పరిశుభ్రంగా ఉండాలని, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కావాలని, నాలాలను, రోడ్లను ఆక్రమించడం వల్ల చాలా నష్టాలు కలుగుతాయని మంత్రి పేర్కొన్నారు. పట్టణంలో గ్రీనరీ పెంచేందుకు విద్యుత్ తీగలకు దూరంగా మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. ప్రజలకు శ్వాస సంబంధిత వ్యాధులు వచ్చే మొక్కలు నాట వద్దని, మంచి మొక్కలు నాటాలని మంత్రి తెలిపారు. వానలు లేని కాలంలో ప్రతి భూమి సాధారణంగా కనిపిస్తుందని, నీటి ప్రవాహక దారులను ఆక్రమించడం వల్ల వరదలు వంటి విపత్కర పరిస్థితుల్లో చాలా ఇబ్బందులకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. అభివృద్ధి పనుల్లో పేదలకు ఎక్కడ అన్యాయం కాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

వెలుగుమట్ల పార్క్ అభివృద్ధి చేస్తామని, ఏవైనా ఆక్రమణలు



తొలగించాల్సిన పరిస్థితులలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలం మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. విద్యాపరంగా, వైద్య పరంగా అభివృద్ధి పరంగా ఖమ్మం పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా అన్ని చర్యలు తీసుకుంటామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సిహెచ్. స్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలో ఆకు ముడత పురుగు నివారణకు రైతులకు సూచనలు



**మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి**

కూసుమంచి సెప్టెంబరు 25 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ



అధికారిని రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో ప్రస్తుత వాతావరణం లో సుడిదోమను గమనించడం జరిగిందనీ,విస్తారంగా వర్షాలు కురిసి గాలిలో అధిక తేమ శాతం, ఉక్కపోత వాతావరణం ఉండటం లాంటి పరిస్థితులలో సుడిదోమ ఉదృతిని గమనించడం జరిగిందనిచివరి దఫా నత్రజని ఎరువులు వేసే రైతులు సుడిదోమ ఉధృతిని బట్టి నత్రజనిని 20-25 కిలోలు మించి వేయరాదనీ ,ముఖ్యంగా అంకురం నుండి చిరుపొట్ట దశలో దోమ ఉధృతిని దోహదపడే క్లోరోపైరిఫాస్, ప్రొఫెనోఫాస్ సింథటిక్ పైరిథ్రాయిడ్ మరియు బయో మందులను ఆకుముడత పురుగు నివారణకు పిచికారి చేసినట్లైతే సుడిదోమ ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. వాటి బదులుగా ఎసిఫేట్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా ఫ్యూబెండమైడ్ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ వంటి మందులను వాడాలి.దోమ ఉధృతిని బట్టి పొలాన్ని అడపా దడపా అరగట్టాలి. ఈ పురుగు పిల్ల దశలో (తెల్లని దోమలు మొక్కల మొదళ్ళ వద్ద) గమనిస్తే బ్యుప్రోఫెజిన్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ ం ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందు 1.5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పిల్ల పెద్ద పురుగులు కలిపి దుబ్బుకి 20-25 దోమలు ఉన్న దశలో డైనోటెఫ్యూరాన్ 0.4గ్రా లేదా పైమెట్రోజైన్ 0.6గ్రా. లేదా ట్రైఫ్లూమెజోఫైరిమ్ 0.48 మి.లీ. లేదా ఎథిప్రోల్ ం ఇమిడాక్లోప్రిడ్ 0.25 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని ఆమె తెలిపారు. పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేస్తే దోమ ఉధృతి బాగా తగ్గుతుంది.అదేవిధంగా వరిలో ఆకు చుట్టు పురుగు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఈ పురుగుని గమనించినట్లయితే సస్యరక్షణలో భాగంగా తొలిదశలో ఏసిఫేట్ 1.5 గ్రా లేదా కార్టప్ హైడ్రాక్లోరైడ్ 2గ్రా లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మి.లి లేదా ఫ్లబెండియామైడ్ 0.25 గ్రా లేదా 0.1 మి.లి , లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిజ్జులరావుపేట క్లస్టర్ ఏ ఈ ఓ రవితేజ రైతులు పాల్గొన్నారు.

# పట్టణాల పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు...

**.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**డంప్ షెడ్ లకు వెంటనే సిసి రోడ్లు వేయించాలి**

**తడి, పొడి చెత్త సెగ్రిగేట్ చేసేందుకు సంపూర్ణ ప్రణాళిక రూపొందించాలి**

**పారిశుధ్య సిబ్బందిని క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా వినియోగించాలి**

**మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:పట్టణాల పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల అభివృద్ధి, పరిపాలనలో ప్రాధాన్యతలను ముందుగా గుర్తించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పారిశుద్ధ్య అంశంలో గ్రిప్ కొంత కోల్పోతున్నామని, పట్టణాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణాల ఎంట్రీ, ఎగ్జిట్ వద్ద చెత్త ఉంటే మనం ఎంత ప్రయత్నం చేసినా పట్టణ పారిశుద్ధ్యానికి మంచి పేరు రాదని కలెక్టర్ తెలిపారు. డంప్ షెడ్ పై అధికారులు శ్రద్ధ వహించాలని, భూమి అందుబాటులో ఉంటే వెంటనే డంప్ షెడ్ కు సిసి రోడ్డు వేయాలని, భూమి లేని పక్షంలో భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి మున్సిపాలిటీ నుంచి రోజుకు ఎంత చెత్త వస్తుందో అంచనాలు రూపొందించాలని, దీనికి అనుగుణంగా డంప్ షెడ్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. డంప్ షెడ్ వద్ద సెగ్రిగేషన్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇంటి నుంచి డంప్ యార్డ్ వరకు తడి, పొడి చెత్త సెగ్రిగేట్ చేసేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు నిరంతరం అవగాహన కల్పన, క్షేత్ర స్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించిన తర్వాత క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు మొదలగు వివిధ వర్గాలకు చెందిన ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. పట్టణాల్లో చెత్త అధికంగా ఉండే స్పాట్స్ లలో 15 స్పాట్స్ ను గుర్తించి వాటిని ముందుగా శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలలో మనం చేస్తున్న పనిని ప్రజలకు తెలిసేలా చూడాలని, శుభ్రం చేసిన ప్రాంతాల ఫోటోలు శుభ్రం చేయడానికి ముందు, తర్వాత తీసి వాటిని ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణాల్లో ఉన్న వ్యాపార, వాణిజ్య సంస్థల చెత్త తొలగింపుకు వారితో సమన్వయం చేసుకుంటూ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని అన్నారు.పట్టణాల్లోని పారిశుద్ధ్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో వంద శాతం రెగ్యులర్ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అటెండెన్స్ పక్కాగా పర్యవేక్షించాలని, ప్రతి ఒక్కరికి నిర్దిష్ట బాధ్యతలు అప్పగించాలని అన్నారు.జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పన్ను వసూలు పై శ్రద్ధ వహించి పూర్తి స్థాయిలో చేయాలని, అదే విధంగా స్థానిక పరిస్థితుల ఆధారంగా వాణిజ్య వ్యాపార సంస్థల ప్రాపర్టీ టాక్స్ రివాల్యుయేషన్ చేయాలనీ కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు టి.యూ.ఎఫ్.ఐ.డి.సి, డి.ఎం.ఎఫ్.టి, పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతినీ అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు రవి బాబు, అహ్మద్ షఫీఉల్లా, వేణు, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలి







**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, సౌకర్యాల ప్రతిపాదనలు సమర్పించాలి**

**జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, ఏఎంసి, జనరల్ వార్డులు, వెయిటింగ్ హాల్, ఐసియూ, ఫార్మసి, మెడికల్ రూమ్ లు, ఓపి, ఫిజియోథెరపి రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో కలెక్టర్ మాట్లాడి, అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాల, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు త్వరగా అందించాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అందించే పౌష్టికాహారం, భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో మందుల రికార్డులు, ఇతర రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలోని ఆర్.ఓ.బి. ప్లాంట్ నిర్వహణ వివరాలు తెలుసుకున్న కలెక్టర్ అవసరాల మేరకు నూతన ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. టూ వీలర్ పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్డిఎస్ కమిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, సీఎస్ఆర్ఎంఓ డా. కళావతి బాయి, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మండల విద్యాశాఖ అధికారిగా దామాల పుల్లయ్య బాధ్యతలు స్వీకరణ

**విద్యారంగంలో మండలాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతా**

**నూతన ఎంఈఓ దామాల పుల్లయ్య**



బోనకల్,సెప్టెంబర్ 25,ప్రజాజ్యోతి:మండల విద్యాశాఖ అధికారిగా దామాల పుల్లయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మండలాలకు సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోలుగా అవకాశాలు కల్పిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.అందులో భాగంగా సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న దామాల పుల్లయ్య నూతన మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రధానోపాధ్యాయులుగా, తదుపరి మండల విద్యాశాఖ అధికారిగా రావడం అనేది ఆనందంగా ఉందని అన్నారు. సకాలంలో ప్రతి పని పూర్తి చేయడం నా లక్ష్యంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రతి పాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాలను నాణ్యతలను పరిశీలించి ప్రభుత్వ కార్యక్రమాలు పాఠశాలలో 100% అమలు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. పిల్లలకు సేవ చేయడం భగవంతుడు ఇచ్చిన గొప్ప వరంలా భావించి, వచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకుంటానని తెలిపారు.రాబోయే రోజుల్లో విద్యాపరంగా మండలాన్ని ప్రథమ స్థానంలో వచ్చేలా చూస్తానని తెలిపారు.విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన పుల్లయ్య స్వస్థలం మండల పరిధిలోని కలకోట గ్రామం కావడం, మండలంలో పలువురితో స్నేహ సంబంధాలు కలిగి ఉండటం తో అభినందనలు వెల్లువెత్తాయి.పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.పలువురు మండలంలోని పలువురు శాలువాలు కప్పి, బోకే అందించి నూతన ఎంఈఓను ఘనంగా సత్కరించారు.

## మల్టీ పర్పస్ వర్కర్స్ కు మెడికల్ క్యాంప్




పెనుబల్లి, సెప్టెంబరు 25 (ప్రజాజ్యోతి): స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నేడు పెనుబల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు పెనుబల్లి మండలం పరిధిలో అన్ని గ్రామం పంచాయతీల మల్టి పర్పస్ వర్కర్స్ అందరికి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్నిపెనుబల్లి మండలం లో ఉన్న మల్టీప్ పర్పస్ వర్కర్స్ అందరూ ఉదయం 10 గంటలకు తమ ఆధార్ కార్డులతో మండల ఆఫీసుకు వచ్చి ఆరోగ్య పరీక్షలు తప్పకుండ చేపించు కోవాలని పెనుబల్లి మండలం హెల్త్ సూపర్వైజర్ బి నాగేశ్వరరావు తెలిపారు.

## వెంకటేశ్వరరెడ్డికి నివాళు లర్పించిన తుమ్మలపల్లి రమేష్..



తల్లాడ, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):తల్లాడ మండలంలోని ముద్దునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ యరమల వెంకటేశ్వర రెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ బుధవారం ఆ గ్రామంలో ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు వెంకటేశ్వర రెడ్డికి మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, హఠాత్తుగా ఆయన మరణ వార్త వినటం చాలా బాధ కలిగించిందన్నారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు అయినాల నరసింహారావు, ధూపాటి నాగరాజు, కృష్ణార్జున్ తదితరులు ఉన్నారు.

## సిరి సీడ్స్ ఆర్థిక సహాయం

### -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల 5 లక్షల చెక్కు అందజేత



ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సిరి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిన మురళీకృష్ణ, వివేకానంద్ అరిమిల్లి, రాకేష్ రెడ్డి లు ఐదు లక్షల రూపాయల చెక్కును అందించారు. హైదరాబాదులోని సచివాలయంలో బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడు తూ వరద ముంపు బాధ్యత ప్రాంతాల వారికి సిరి సీడ్స్ తమ వంతు సహాయం అందజేయడం అభినందనీయం అన్నారు.

# జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ అధ్యక్షులుగా సైదులు

### - సత్వర ఇండ్ల స్థలాల సాధనకు కృషి



ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి : స్థంభాద్రి జర్నలిస్టు మ్యూచువలీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మంకు అధ్యక్షులుగా కనకం సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సొసైటీ ఆవిర్భావం నుంచి అధ్యక్షులుగా కొనసాగిన ఏనుగు వెంకటేశ్వరరావు రాజీనామాతో ఈ ఎన్నిక అనివార్యమైంది. బుధవారం స్థానిక మంచికంటి భవనంలో టియుడబ్ల్యూజె (ఐజేయు), టియుడబ్ల్యూజె (టిజెఎఫ్), టియుడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టు సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఇండ్ల స్థలాల సాధనకు సంబంధించి తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించారు. అనంతరం జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ డైరెక్టర్లు సమావేశమై నూతన అధ్యక్షున్ని ఎన్నుకోవడంతో పాటు పలు తీర్మానాలు చేయడం జరిగింది. తొలుత సంఘం ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశమై ఏనుగు వెంకటేశ్వరరావు రాజీనామాను సభ్యుల చర్చల అనంతరం ఆమోదించడం జరిగింది. నూతన అధ్యక్షులుగా కనకం సైదులు పేరును ఏనుగు వెంకటేశ్వరరావు ప్రతిపాదించగా వై. సాంబశివరావు బలపరిచారు. పోటీ లేకపోవడంతో అధ్యక్షునిగా కనకం సైదులు ఎన్నికైనట్లు ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు ప్రకటించారు. అనంతరం కనకం సైదులు అధ్యక్షతన సొసైటీ డైరెక్టర్ల సమావేశం జరిగింది. ఈసమావేశంలో తొలి



తీర్మానాన్ని మైసా పాపారావు ప్రవేశపెట్టారు. సంఘ సభ్యత్వాన్ని పెంపుదల చేయాలని వీలైనంత త్వరలో అర్హత కలిగిన సభ్యులందరికి సభ్యత్వం ఇవ్వడంతో పాటు అన్ని సంఘాలను కలుపుకుని ఇండ్ల స్థలాల సాధనను మరింత వేగవంతం చేయాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా అమోదించారు. అధ్యక్షులు కనకం సైదులు సొసైటీకి ఇప్పటి వరకు ఉపాధ్యక్షులుగా, కార్యదర్శిగా, కోశాధికారిగా పనిచేసిన వారు రాజీనామా చేసి తిరిగి నూతనంగా ఎన్నిక జరపాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. జర్నలిస్టు యూనియన్ల సహకారం కూడా తీసుకోవాలని మూడు సంఘాల నుంచి ఒక్కొక్కరి చొప్పున సలహా మండలిగా ఏర్పాటు చేసుకోవాలని సమావేశం నిర్ణయించింది. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో నిరంతరం సంబంధాలు నిర్వహిస్తూ ఏలైనంత త్వరగా స్థలాలను రాబట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు బత్తుల వాసు, అలస్యం అప్పారావు పాల్గొన్నారు. వాసు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ




ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:ఖమ్మం నగరంలో జరిగిన సమావేశంలో మహిళలకు చట్టసభలతో పాటు అన్ని రంగాలలో 33% రిజర్వేషన్లు కల్పించాలని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు . మహిళలను క్రీడా రంగము తో పాటు , రాజకీయ రంగముతో పాటు , విద్యారంగము తో పాటు , సాంస్కృతిక రంగాలలో, ఉద్యోగ రంగాలలో అణిచివేత ధోరణి ఎక్కువగా కనిపిస్తుందని నరాల సత్యనారాయణ ఆవేదన చెందారు . మహిళలకు పార్లమెంట్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి నప్పటికీ అది పేపర్లకే పరిమితం అవుతుంది తప్ప అమలు కావడం లేదు అని అన్నారు . మహిళలను బానిసలుగా చూస్తున్న ఈ సమాజానికి బుద్ధి చెప్పాలంటే అన్ని రంగాలలో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా పార్లమెంటులో చట్టాలు తేవాలని సూచించారు . విద్యాలయాలలో, క్రీడా రంగంలో, రాజకీయ రంగంలో, సాంస్కృతిక రంగంలో, ఉద్యోగ ఉపాధి రంగంలో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు పోతుంది . ఒక స్త్రీ చదువుకున్నట్లయితే ఆ కుటుంబమంతా చదువుకున్నట్లే . స్త్రీ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబంలో ఉన్న వారందరినీ కూడా విద్యావంతులుగా తయారు చేసే బాధ్యతను తీసుకుంటుంది . అందుకే మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సోమా కిరణ్ మై ,సిహెచ్ నాగమణి ఉమా ,జయలక్ష్మి , నాగమణి సరోజ దిరిశాల ఉమా సౌజన్య రాయలసంధ్య అని గా గౌరీ మహేశ్వర పుమాధవి గంగుల శ్రీదేవి, అనసూర్య రాజ్య లక్ష్మిసింధు కమల , చింతల సుజాత , రమాదేవి , దుగ్గిరాల కోటేశ్వరి , కనకమండి విజయలక్ష్మి , ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ రామ్ నగర్ లో డ్రైనేజ్ కు శంకుస్థాపన



### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:తనపై నమ్మకంతో ఖమ్మం ప్రజలు భారీ మెజార్టీ తో గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఖమ్మం కీర్తి ప్రతిష్ఠ పెంచేలా పనిచేస్తానని వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం 16వ డివిజన్లో శ్రీరాంనగర్లో డ్రైనేజీ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహకారం తో ఖమ్మం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు.ఇతర ప్రాంతాల వారు ఖమ్మం లో నివసించాలని అనుకునేలా మౌలిక వసతులు సదుపాయాలు కల్పన చేయనున్నట్లు తెలిపారు.ఖమ్మం నగరం పరిశుభ్రంగా ఉండాలి శాంతిభద్రతల సమస్య భూ కబ్జాలు లేకుండా ఉండాలి అనేది తన లక్ష్యమన్నారు. కార్పొరేటర్లు పదవులు తాత్కాలికం అనే విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు.మనం చేసే పనులు పది తరాలు ఉపయోగపడేలా ఉండాలని ఆయన అన్నారు. మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉన్న పేద ప్రజలకు ఇతర ప్రాంతాల్లో ఇళ్లు ఇచ్చాకే వారిని తరలించనున్నట్లు తెలిపారు. ఖమ్మం ఖిల్లా పై రోప్ వే ఏర్పాటు తో పర్యాటక అభివృద్ధి, వెలుగుమట్ల అర్బన్ పార్కు ను ఖమ్మం కు టూరిజం సెంటర్ గా అభివృద్ధి చేస్తామన్నారు.కార్యక్రమంలో మేయర్ నీరజ, కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, డీ సీ సీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మురుగు నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన









ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడం కోసం మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, ఎస్ ఈ & టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి ధ్వంసలాపురంలో మురిగినీడి శుద్ధి కేంద్రం పెట్టటానికి అనువుగా ఉండే ప్రదేశాలను బుధవారం పరిశీలించారు. ధ్వంసలపురం చెరువు పక్కన ఉన్నటువంటి ప్రదేశాన్ని పరిశీలించారు.తదనంతరం ముస్తఫా నగర్ శ్రీనివాస్ నగర్ లోని డివైడర్లను పరిశీలించి డివైడర్ లో మొక్కలు లేకుండా గ్యాప్ లు ఉన్న దగ్గర మొక్కలు వేయించాలని అసిస్టెంట్ కమిషనర్ను ఆదేశించారు.ఖానాపురం లో నిర్మిస్తున్నటువంటి వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పక్కన ఉన్నటువంటి కాళీ ప్లేస్ ని పరిశీలించడం జరిగినది.అక్కడ కొంత ప్రదేశాన్ని గ్రీనరీ ఏర్పాటు చేసి కొంత ప్రదేశంలో యూపీహెచ్సీ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ని ఏర్పాటు చేయడానికి అనువుగా ఉండే ప్లేస్ ని గుర్తించి చెప్పాలని ఎస్సీకి చెప్పారు.ఈ ప్రదేశంలో ఏమైనా అక్రమ కట్టడాలు ఉన్నాయా అనేది గుర్తించాలని ఏసిపికి ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంట అసిస్టెంట్ కమిషనర్, ఎస్ఈ & ఈ ఈ పబ్లిక్ హెల్త్ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మహోన్నతుడు బర్ధన్







## బర్ధన్ శత జయంతి సభలో పోటు ప్రసాద్

ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి: కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మహోన్నతుడు అర్ధేంద్ భూషన్ బర్ధన్ అని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. తుది శ్వాస వరకు పేదల అభ్యున్నతి కోసం పరితపించిన మహనీయుడు చిరస్మరణీయుడన్నారు. బర్ధన శతజయంతి సందర్భంగా బుధవారం గిరి ప్రసాద్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమ్ముల జితేందర్రెడ్డి అధ్యక్షతన జరిగిన శతజయంతిసభలో పాటు ప్రసాద్ మాట్లాడుతూ యుక్తవయస్సునుంచి వామపక్షభావజాలాన్ని అలవర్చుకున్న బర్దన్ ఎ.ఐ.ఎస్.ఎఫ్, జాతీయ అధ్యక్షలుగా, కార్యదర్శిగా పనిచేశారన్నారు. యువజన ఉద్యమాలలోను పనిచేసిన బర్ధన్ నాగపూర్ కేంద్రంగా భారత కమ్యూనిస్టుపార్టీ ఎ.ఐ.టి.యు.సి. నిర్మాణం కోసం పనిచేశారన్నారు. 1957-62 మధ్యకాలం నాగపూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికై ప్రజల పక్షాన తన గొంతుకను వినిపించారని ప్రసాద్ తెలిపారు. నాగపూర్లో బీజేపీ మూకలను ఎదుర్కొని బలమైన ట్రేడయూనియన్లు నిర్మించారని కార్మిక హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన బర్దన్ ఇప్పటికీ ఆ ప్రాంతంలో నిత్యస్మరణీయుడని ఆయన తెలిపారు. బీహార్ బొగ్గుగనులు పారిశ్రామిక ప్రాంతాలలో ఎ.ఐ.టి.యు.సి. కమ్యూనిస్టుపార్టీని ఒక బలమైన పార్టీ తీర్చిద్దిన బర్ధన్ ఎ.ఐ.టి.యు.సి. ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షులుగా పనిచేశారని కమ్యూనిస్టుపార్టీకి 2వ తరం సిద్ధాంత కర్తల్లో ఎ.బి. బర్దన్ ఒకరని ప్రసాద్ తెలిపారు. పలుపోరాటాలకు నాయకత్వం వహించిన ఆయన యు.పి.ఏ ప్రభుత్వ ఏర్పాటులో ప్రజా అనుకూలమైన ఆటవీహక్కుల చట్టం, సమాచారహక్కుచట్టం, పనికి ఆహారపథకం మొదలైనవి తీసుకరావడంలో కీలక పాత్ర పోషించారని ప్రసాద్ తెలిపారు. నిరంతరం కమ్యూనిస్టు ఉద్యమాలలో పనిచేస్తూ ప్రజా సమస్యల కోసం కృషి చేయడమే బర్ధనక్కు మనమిచ్చే నివాళీ అని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు. కొండపర్తి గోవిందరావు జిల్లా కార్యవర్గసభ్యులు బి.జి.క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు, రావిశివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, గాదె లక్షినారాయణ, పగిడిపల్లి ఏసు, యానాలి సాంబశివరెడ్డి, తూము రోషన్ కుమార్, యంగల ఆనందరావు, ఎస్.కె. సైదా, పి.మోహన్ రావు, జ్వాల నర్సింహారావు, మేకల రవికుమార్, ఎ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకుడు సలాం ని పరామర్శించిన తుమ్మల



ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:ఇటీవల గుండె కి ఆపరేషన్ అయిన విషయాన్ని తెలుసుకొని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా సలాం ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితినీ అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకుని ప్రజలోకి రావాలని ఆకాంశిస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. తుమ్మల వెంట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, రాష్ట్ర నాయకులు నల్లమల్ల వెంకటేశ్వర్లు, సాదు రమేష్ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు యానాలి సాంబశివారెడ్డి, నూనె శశిధర్, జాల నరసింహారావు వారి కుటుంబ సభ్యులు డాక్టర్ పాషా, హుస్సేన్ పాషా, శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 7 వరకు పలు రైలు రద్దు










ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి: శాత వా హన, గోల్కొండ, కృష్ణా, పాసింజర్ లు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ ఏడో తారీఖు వరకురద్దు చేయబడినది.ఇంటర్ సి టీ ఎక్స్ప్రెస్ సెప్టెం బర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు రద్దు చేయబ డి నట్లు రైల్వే అధికారులు తెలిపారు

# మిస్సింగ్ కేసు నమోదు



కల్లూరు సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి): మతిస్థిమితం లేక ఇంటి నుండి బయటకు వెళ్లిన వృద్ధుడు తిరిగి రాకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై షాకీర్ తెలిపారు.పోలీసులు ఇచ్చిన వివరాల ప్రకారం పుల్లయ్య బంజర్ రోడ్ లో నన్న కృష్ణయ్య (73) సం వత్సరాల వృద్ధుడు. మతిస్థిమితం లేక మధ్యాహ్నం ఇంటి నుండి బ యటకు వెళ్లి పోయాడని ఫిర్యాది రాలు నన్నా బ్రహ్మానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు వృద్ధుడుపై మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై షాకీర్ తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



చింతకాని, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:సుమారు 40 సంవత్సరాల వయసుగల వ్యక్తి పందిళ్ళపల్లి-చింతకాని రైల్వే స్టేషన్లో మధ్యన కే.ఎం .నెంబర్ 497 / 20 -22 డౌన్ లైన్ ట్రాక్ ప్రక్కన ఏదో గుర్తు తెలియని దిగువకు వెళ్ళు రైలు బండి నుండి ప్రమాదవశాస్తూ జారిపడి మరణించాడు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం మృతిని ఎత్తు 5.'5" చామన చాయ, గుండ్రని ముఖము. నల్లని వెంట్రుకలు, కుడి చాతి పై ఒక పుట్టు మచ్చ కలదు. మృతుని మృతదేహంపై ఆఫ్ చేతుల తెల్లని బనియన్ ,నల్లని లోయర్ ధరించి ఉన్నాడు. కుడి చేతికి నల్లని దారము, పసుపు పచ్చని దారము కట్టబడియున్నది. మృతిని వద్ద అడ్రస్ కు సంబంధించిన వివరములు లభించలేదు. మృతదేహంను ఖమ్మం మార్చురీ రూమ్నకు తరలించుట కొరకు అన్నం పౌండేషన్ తెలియపరచగా వారి బృందంతో, వాహనము తీసుకొని వచ్చి మృత దేహమును వారి వాహనం ద్వారా ప్రభుత్వాసుపత్రి ఖమ్మం మార్చురి రూమునకు తరలించనైనది. మృతుని వివరములు తెలిపినచో ఈ క్రింది ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు 984811 4202,87125 68499

# డంపింగ్ యార్డు తొలగించాలని ఆరవ రోజు దీక్ష





ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి: ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని రాపర్తి నగర్ బిసి కాలనీ సమీపంలో గల డంపింగ్ యార్డును తొలగించాలని చేపట్టిన -రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. డంపింగ్ యార్డుతో ఐదారు కాలనీలలో ఉన్న వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు -పడుతున్నారు. దుర్గంధానికి శ్వాసకోశ వ్యాధులు సోకి అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానికులు డంపింగ్ యార్డుకు వచ్చే ట్రాక్టర్లను అడ్డు కోవడంతో పాటు ఇక్కడి నుంచి డంపింగ్ యార్డును తొలగించాలని రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అరవ రోజు నిరాహార -దీక్ష లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోటు కళావతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడా వీరన్న, రామ్మూర్తి, కృష్ణమూర్తి, మిలటరి రాందాస్, దోమల రవి, విజయ, టివి రమణ, టిడిపి నుంచి గోపి భాస్కర్, పగడాల నాగేశ్వరరావు, బాబు, బానోత్ చందర్, అనుముల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్షలకు సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ ప్రజలను తీవ్ర అనారోగ్య పాలు చేస్తున్న డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. కార్పోరేషన్ అధికారులు ఇదే రీతిలో వ్యవహరిస్తే ఆందోళనను ఉధృతం చేస్తామని, నగరాన్ని స్తంభింప జేస్తామని మౌలానా తెలిపారు.

# రుణమాఫీ కాలేదు... వడ్డీలు కట్టండి

**హైదరాబాద్ :** తెలంగాణలో చాలామంది రైతులు దిక్కుతొచని పరిస్థితుల్లో ఉన్నారు. ఓవైపు ప్రభుత్వం రుణమాఫీ చేశామని.. చేస్తామని చెబుతోంది. మరోవైపు రుణ మాఫీ కాలేదు.. వడ్డీలు చెల్లించాలని బ్యాంకులు, సహకార సంఘాలు హుకుం జారీ చేస్తున్నాయి. దీంతో ఏం చేయాలో తెలియక రైతులు రోడ్డెక్కుతున్నారు. బ్యాంకుల ముందు ఇంకా బారులు తీరుతున్నారు.పంద్రాగస్టు లోపు రైతు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఆగస్టు నెలాఖరులోగా రుణమాఫీ పూర్తవుతుందని చెప్పారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని మంత్రులు స్పష్టం చేశారు. కానీ.. ప్రభుత్వం చెప్పిన గడువు ముగిసి నెల రోజులు గడుస్తున్నా.. సంపూర్ణ రుణ మాఫీ కాలేదు.జులై 18న అర్హులైన రైతుల ఖాతాల్లో రూ.1 లక్ష వరకు ఉన్న రుణాన్ని మాఫీ చేశారు. వడ్డీతో పాటు.. లక్ష వరకు ఉన్న రుణం డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశారు. జులై 31వ తేదీ నుంచి రూ.1.50 లక్షల రుణం ఉన్న రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పింది. జులై 31 వరకు మొత్తం 18 లక్షలకు పైగా రైతులకు లబ్ధి చేకూరిందని వివరాలు వెల్లడించింది.రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు తీసుకున్న రుణాలను ఆగస్టు 14 తేదీలోపు మాఫీ చేస్తామని ప్రకటించింది. దీనికి సంబంధించి రుణమాఫీ లిస్ట్ అధికారులు విడుదల చేశారు. కానీ.. అసలు సమస్య ఇక్కడే మొదలైంది. లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు రుణం తీసుకున్న రైతులకు ఇంకా మాఫీ కాలేదు. దీంతో రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికీ వేలాది మంది రైతులకు సంపూర్ణ రుణమాఫీ కాలేదు. తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించాలని బ్యాంకులు, సహకార సంఘాలు రైతులపై ఒత్తిడి పెంచుతున్నాయి. దీంతో రైతులు




బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. తాజాగా.. వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో రుణమాఫీ కాలేదని రైతన్నలు రోడ్డెక్కి ఆందోళన చేశారు. రుణమాఫీ కాలేదని, కొత్త రుణాల మంజూరులో బ్యాంకర్లు అలసత్వం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్బీఐ బ్యాంకు ముందు రోడ్డుపై బైఠాయించారు.గతంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని.. ఆందోళన చెందవద్దని సూచించారు. కొన్ని సాంకేతిక కారణాలతో రుణ మాఫీ కాలేదని.. త్వరలోనే సమస్యలు పరిష్కరించి రుణ మాఫీ చేస్తామని చెప్పారు. మంత్రులు ఈ మాట చెప్పి 20 రోజులు గడుస్తోంది. అయినా రుణ మాఫీ కాలేదు. దీంతో రైతులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.